క్లుప్తంగా

పెండింగ్ వేతనాలు చెల్లించాలి



మక్తల్: మిషన్ భగీరథ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వాకిటి శ్రీహరి అన్నారు. మిషన్ భగీరథ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం ఖానాపూర్ పంప్‌హౌజ్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యసాయి సెగ్మెంట్‌లో పని చేస్తున్న కార్మికులకు ఐదు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కార్మికులకు ప్రతి నెలా వేతనాలు చెల్లించేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కిరణ్, ఆంజనేయులు, సత్యనారాయణ, రమేష్‌రావు, లక్ష్మణ్‌రావు, శ్రీనివాసులు, రవికుమార్, వెంకటయ్య, మహేష్ పాల్గొన్నారు.

నెమలి అప్పగింత



ఊట్కూరు: మండలంలోని పెద్దజట్రం గ్రామశివారులో గాయపడి అచేతన స్థితిలో ఉన్న నెమలిని సోమవారం రైతు గౌరీశంకర్ గుర్తించి అటవీశాఖ అధికారి శ్రీనివాస్‌కు అప్పగించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ కిరణ్, కుర్వ శ్రీను, రమేష్ ఉన్నారు.

బీఆర్ఎస్‌తోనే ప్రగతి



కోయిల్‌కొండ: బీఆర్ఎస్‌తోనే గ్రామాలు అభివృద్ధి సాధించాయని ఎంపీపీ శశికళ, జెడ్పీటీసీ విజయ్‌భాస్కర్‌రెడ్డి అన్నారు. సోమవారం బూర్గుపల్లిలో బస్టాండ్ ప్రాంగణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి కృషితో బస్టాండ్ నిర్మాణానికి సీడీపీ నిధులు రూ.6లక్షలు మంజూరైనట్లు తెలిపారు. పనుల్లో నాణ్యత పాటించి, త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ కృష్ణయ్యయాదవ్, సర్పంచ్ కృష్ణవేణిరాజు, సింగిల్‌విండో‌చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ



మహబూబ్‌నగర్ క్రీడలు: ముంబయిలోని అంధేరీ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఈనెల 1, 2 తేదీల్లో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో జిల్లా కేంద్రంలోని కింగ్ షోటోకాన్ కరాటేడూ ఇండియా విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు ఫౌండర్ జహంగీర్‌పాష ఖాద్రీ తెలిపారు. విద్యార్థులను ఈ సందర్భంగా సోమవారం అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

చట్టానికి అందరూ సమానమే

పెబ్బేరు రూరల్: చట్టానికి అందరూ సమానమేనని న్యాయమూర్తి రజని అన్నారు. ఈ మేరకు ఆమె వనపర్తి మండల శివారులోని చేయూత వృద్ధాశ్రమంలో నాయవిజ్ఞాన సేవాదికార సంస్థ ఆధ్వర్యలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. వృద్ధులకు చట్టాల గురించి వారికి వివరించారు. అనంతరం వృద్ధులకు వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టరు వైష్ణవి, అరుణ, నిర్మల, వెంకటేశ్వరమ్మ, రాము తదితరులు పాల్గొన్నారు.

సామాజిక అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడుదాం

మదనాపురం: కుల నిర్మూలన, సామాజిక అణిచివేతకు వ్యతిరేకంగా పోరాడాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రాజు అన్నారు. సోమవారం కేవీపీఎస్ సంఘం 25వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కేవీపీఎస్ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నేటికీ దళితులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్రాములు, దావిద్, మొగులన్న, నాగన్న, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.



నర్వలో..



నారాయణపేటలో గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



యూటీఎఫ్ ఆధ్వర్యంలో..



లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..

గాంధీజీ ఆశయసాధనకు పాటుపడదాం

- మహాత్ముడికి నివాళులర్పించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

నారాయణపేట/రూరల్: మహాత్మాగాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పలువురు పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ జయంతిని సోమవారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ, విద్యుత్, ఎమ్మార్సీ, తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాలతోపాటు సఖి కేంద్రం, ఆర్టీసీ డిపో, శ్రీహంసవాహిని స్కూల్‌లో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా వివిధ పార్టీలు, సామాజిక సేవా సంస్థలు, సంఘాల నాయకులు గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాబాకాలనీలో రోడ్లకు ఇరువైపులా కాలనీ వాసులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో సుదర్శన్‌రెడ్డి, సత్యనారాయణ, కుర్మయ్య, కాశీనాథ్ పాల్గొన్నారు.

మక్తల్: పట్టణంతోపాటు మండలంలో మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు వాకిటిశ్ శ్రీహరితోపాటు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భిణులు, బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ, ఆశావర్కర్లు గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందజేసి, నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వనజ, శ్రీనివాస్‌గుప్తా, మహిపాల్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, జగదీష్, హరికృష్ణ, ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, వెంకటేష్, గణేష్‌కుమార్, అంబదాస్, గోవర్ధన్, రవికుమార్ పాల్గొన్నారు.

ఊట్కూరు: మండల కేంద్రంతోపాటు తిప్పరాస్‌పల్లి, బిజ్వార్, పులిమామిడి, మల్లేపల్లి తదితర గ్రామాల్లో గాంధీజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సూర్యప్రకాష్‌రెడ్డి, సుమంగళ, యశోద, కార్యదర్శి జావీదు, సుమలత పాల్గొన్నారు.

మాగనూర్: గాంధీజీ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ పయనించాలని ఎంపీపీ శ్యామలమ్మ అన్నారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శశికళ, ఎంపీఓ జైపాల్‌రెడ్డి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ అమీర్, జెడ్పీటీసీ వెంకటయ్య, సింగిల్‌విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరికల్: మండలంలో మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. వర్తక వాణిజ్య సంఘం, ఆర్యవైశ్య, అఖిలపక్షం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీఐ రమేష్, ఎస్‌ఐ హరిప్రసాద్‌రెడ్డి, ఆనంద్‌కుమార్, రాజేష్, శేఖర్, వీరన్న, రామకృష్ణ, హరీష్, కృష్ణయ్య, రాజు, మల్లేష్ పాల్గొన్నారు.

కోస్గి: మండల కేంద్రంలో పలు సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ మ్యాకల శిరీష ఆధ్వర్యంలో గాంధీజీ జయంతి నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

ధన్వాడ: మండల కేంద్రంలో మహాత్మాగాంధీ జయంతిని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

నర్వ: మండల కేంద్రంతోపాటు కల్వాల్, యాంకి, లంకాల్, రాజుపల్లి, జక్కన్నపల్లి గ్రామాల్లో మహాత్మాగాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్‌చైర్మన్ లక్ష్మన్న, వైస్‌ఎంపీపీ వీణావతి, సర్పంచ్ పెద్దింటి సంధ్య, రవీందర్‌రెడ్డి, అయ్యప్ప, శంకర్ పాల్గొన్నారు.



మరికల్‌లో గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న అధికారులు, నాయకులు



కోస్గిలో..



మాగనూర్‌లో..



జిల్లా కేంద్రంలో నివాళులర్పిస్తున్న పీఆర్టీయూ నాయకులు



మక్తల్ మండల పరిషత్ కార్యాలయంలో..



ఊట్కూరు మండలం తిప్పరాస్‌పల్లిలో..

రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపిక



మక్తల్: హైదరాబాద్‌లో ఈనెల 13, 14 తేదీల్లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలకు మక్తల్ నుంచి 14మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చాటి విజేతగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పీఈటీలు అంబ్రేష్, రమేష్‌కుమార్, శ్రీహరి, యాదగిరి, అబ్దుల్ రవూఫ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మరికల్: మండల కేంద్రంలోని రాయిచూర్ రోడ్డులో 11కేవీ లైన్ మరమ్మతు కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏఈ రవికాంత్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 11నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



నర్వ: ప్రతి ఒక్కరూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఉపసర్పంచ్ సువర్ణ కోరారు. స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొత్తపల్లిలో సోమవారం పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పించారు. స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మల్లేష్, రాజారెడ్డి, అశోక్, రాములు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి



మక్తల్ న్యూశబరి కాలనీలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి

మక్తల్: సీఎం సహకారంతో మక్తల్ మున్సిపాలిటీని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని న్యూశబరి కాలనీలో సోమవారం ఎస్‌డీఎఫ్ నిధులు రూ.30లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ, పల్లె ప్రజలకు అన్ని వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలో రూ.5కోట్లతో సీసీరోడ్లు, డ్రైయినేజీలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో సీఎం కేసీఆర్ దేశంలో నంబర్‌వన్ స్థానంలో నిలిచారన్నారు. ప్రభుత్వ పథకాలతో ప్రతి ఇంటికీ లబ్ధి చేకూరుతోందన్నారు. అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, కమిషనర్ బాల్‌రాంనాయక్, ఏఈ నాగశివ ,శ్రీనివాస్ గుప్తా, నేతాజీరెడ్డి, ఈశ్వర్, కోఆప్షన్ సభ్యుడు శంషాద్దీన్, ఆంజనేయులు, వెంకట్‌రెడ్డి, సత్యారెడ్డి, లింగారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థికి అభినందన

పట్టణానికి చెందిన జర్నలిస్ట్ నరేందర్ కుమారుడు నవీన్ నీట్‌లో ప్రతిభకనబర్చి సిద్దిపేట మెడికల్ కళాశాలలో సీటు సాధించాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టెం విద్యార్థి నవీన్‌ను శాలువాతో సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటయ్య, నాయకులు అనంతప్రసాద్, బాల్‌రాజు, శ్రీనివాసులు, ఆశోక్‌కుమార్, రాము, లచ్చప్ప తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ సేవకుడు.. లాల్ బహదూర్‌శాస్త్రి



లాల్ బహదూర్‌శాస్త్రి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు



నివాళులర్పిస్తున్న తపస్ నాయకులు

నారాయణపేట రూరల్: నిస్వార్థంగా దేశానికి సేవలు అందించిన మహనీయుడు దివంగత ప్రధాని లాల్ బహదూర్‌శాస్త్రి అని పలువురు కొనియాడారు. జిల్లా కేంద్రంలో సోమవారం లాల్ బహదూర్‌శాస్త్రి జయంతిని ఘనంగా నిర్వహించారు. బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాసులు, వీరసవార్కార్ చౌరస్తాలో తపస్ జిల్లా అధ్యక్షుడు శేర్ కృష్ణారెడ్డి, వివేకానంద పార్క్‌లో పీఆర్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, శ్రీహంసవాహిని స్కూల్‌లో హెచ్ఎం రాజేష్ ఆధ్వర్యంలో లాల్ బహదూర్‌శాస్త్రి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి రాజకీయ నాయకుడు లాల్ బహదూర్‌శాస్త్రిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. శ్రీనివాస్, రఘురామయ్యగౌడ్, సత్యయాదవ్, రఘువీర్, బాలరాజు, నర్సింహ, భాస్కర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, రఘువీర్, జనార్దన్, విశ్వనాథ్, సంతోష్, సుజాత, అమల పాల్గొన్నారు.

69 జీఓను అమలుపర్చాలి



మాట్లాడుతున్న నర్సింహ

మక్తల్: జీఓ 69 మేరకు నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టి జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలని జలసాధన సమితి జిల్లా కోకన్వీనర్ నర్సింహ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు సాగునీటి వసతి కల్పనపై పాలకులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో జిల్లా రైతులకు సాగునీళ్లు అందవన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నది నీళ్లు, నిధులు, నియామకాల కోసమే అని గుర్తుచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం చేపట్టాలని అప్పటి ప్రభుత్వం 69 జీఓను జారీ చేస్తే.. బీఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసి జిల్లా రైతులకు తీరని అన్యాయం చేసిందని విమర్శించారు. జిల్లాపై కపట ప్రేమ చూపుతూ ప్రజలను మభ్యపెట్టేలా వ్యవహరించడం తగదన్నారు. నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం తెచ్చిన తర్వాతే జిల్లాలో సీఎం, మంత్రులు కాలు పెట్టాలన్నారు. జూరాల ప్రాజెక్టులోని 7.10 టీఎంసీల నికరజలాలతో జిల్లాలోని లక్షా 50వేల ఎకరాలకు సాగునీరందించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగప్ప, ప్రతాప్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రప్ప, నర్సింహులు, తిరుమలేష్, ఆనంద్ తదితరులు ఉన్నారు.

ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



మక్తల్‌లో కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్



మరికల్‌లో..

మరికల్: ఆరోగ్యంపై అందరూ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జెడ్పీ వైస్‌చైర్‌పర్సన్ సురేఖ సూచించారు. మండల వికాస వేదిక ఆధ్వర్యంలో సోమవారం స్థానిక గ్రంథాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. మహబూబ్‌నగర్ న్యూరో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి డాక్టర్ జీవీకేఆర్ గౌడ్ దాదాపు 200మందికి పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ రవి, సీఐ రమేష్, ఎస్‌ఐ హరిప్రసాద్‌రెడ్డి, ఆంజనేయులు, శ్రీకాంత్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, గోపాల్, రాజేష్, మతీన్, మల్లయ్య పాల్గొన్నారు.

మక్తల్: లయన్స్ క్లబ్ ఆఫ్ బీమా ఆధ్వర్యంలో కంటి వైద్యశిబిరం నిర్వహించారు. మొత్తం 150మందికి పరీక్షలు నిర్వహించి, శస్త్రచికిత్స నిమిత్త 75మందిని ఏనుగొండ కందూర్ రాంరెడ్డి కంటి ఆస్పత్రికి రెఫర్ చేసినట్లు నిర్వాహకుడు అంబాదాస్ తెలిపారు. రవిరెడ్డి, పృథ్వీరాజ్, పత్య ఆంజనేయులు, సిద్ధలింగప్ప, వరనప్ప, డీవీ చారి, శ్రీనివాసులు, గవినోళ్ల జైపాల్‌రెడ్డి, వెంకటేష్, శంకర్ పాల్గొన్నారు.

8న యాదవుల ఆత్మీయ సమ్మేళనం

కోస్గి: జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో ఈనెల 8న యాదవుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింహులు తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం సమ్మేళనం పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమానికి రాష్ట్రస్థాయి నాయకులు హాజరవుతారని, గొల్లకురుమలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా డైరెక్టర్ అల్లాపురం నర్సింహులు, శ్రీనివాస్, హన్మంతు, రమేష్, వెంకటయ్య పాల్గొన్నారు.

ఊట్కూరు: జిల్లా కేంద్రంలో 8న నిర్వహించనున్న యాదవ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రఘువీర్‌యాదవ్ కోరారు. మండల కేంద్రంలో ఆత్మీయ సమ్మేళన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులు రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో అన్ని పార్టీలు యాదవులకు 22 ఎమ్మెల్యే సీట్లు, ఒక ఎంపీ, ఒక ఎమ్మెల్సీ సీటు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు ఆనంద్‌యాదవ్, విజయకుమార్, దివాకర్, భాస్కర్, రాము యాదవ్ పాల్గొన్నారు.



ఊట్కూరులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

కార్మికులపై చిన్నచూపు తగదు



మక్తల్‌లో సమ్మె చేపట్టిన కార్మికులు



కోస్గిలో..

మక్తల్: మధ్యాహ్నభోజన పథకం కార్మికుల సమస్యలపై ప్రభుత్వం చిన్నచూపు చూడటం తగదని ఇఫ్టూ జిల్లా అధ్యక్షుడు కిరణ్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద కార్మికులు చేపట్టిన సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు క్రమం తప్పకుండా మధ్యాహ్నభోజనం అందిస్తున్న కార్మికులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడం సరికాదన్నారు. కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించడంతోపాటు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏజీ భుట్టో, ఈశ్వర్, అనంద్, శారద, అజయ్, వెంకట్రాంరెడ్డి, ఆంజనేయులు, నర్సింహులు, పద్మమ్మ, బాబమ్మ, లలిత, ప్రవీణ్, వెంకటమ్మ ఉన్నారు.

మరికల్: మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి వెంకటయ్య ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట కారికులు చేపట్టిన నిరవధిక సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీఓ 8 ప్రకారం పెంచిన వేతనాలతోపాటు కనీస వేతనం రూ.25వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని తెలిపారు. కార్యక్రమంలో తిరుపతమ్మ, మున్నమ్మ, అరుణ, అంజిలమ్మ, భాగ్యమ్మ, శివనీల, లక్ష్మి, ఆంజనేయులు, ఫాతిమాబేగం తదితరులు పాల్గొన్నారు.

కోస్గి: ప్రభుత్వ పాఠశాలల్లో కొన్నేళ్లుగా అరకొర వేతనాలకు పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని తపస్ నాయకులు డిమాండ్ చేశారు. కోస్గి, గుండుమాల్ మండలాల్లో కార్మికుల సమ్మెకు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో మల్లికార్జున్, అనంతయ్య, వెంకటేష్, రవీందర్‌నాయక్, పరందాములు, నరేందర్, శశిధర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలపై దాడి హేయం

నారాయణపేట: జిల్లా కేంద్రంలో ఆదివారం శాంతియుతంగా ఆందోళన చేపట్టిన అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లపై పోలీసులు దాడి చేయడం హేయమైన చర్య అని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామారెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి కొండన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ భవన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రజాస్వామ్యబద్ధంగా నర్సిరెడ్డి చౌరస్తాలో రాస్తారోకో చేస్తున్న అంగన్‌వాడీలపై డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేయడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీలపై విచక్షణారహితంగా దాడిచేసి గాయపరిచి, మహిళలను అవమానకరంగా కించపరుస్తూ బూతులు తిట్టిన డీఎస్పీని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజాస్వామికవాదులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా మహాత్మాగాంధీ విగ్రహానికి అంగన్‌వాడీలు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మహేష్‌కుమార్‌గౌడ్, దస్తప్ప, నరహరి, మల్లేష్ పాల్గొన్నారు.

మాగనూర్: అంగన్‌వాడీ టీచర్లపై పోలీసుల దాడి సిగ్గుచేటని సీఐటీయూ జిల్లా కోకన్వీనర్ ఆంజనేయులు అన్నారు. జిల్లా కేంద్రంలో పోలీసుల లాఠీచార్జీకి నిరసనగా మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. భరత్‌కుమార్, ప్రసన్న, శివకుమారి, అయేషా, కృష్ణ, సునీత, మల్లమ్మ, శాంతమ్మ, అనురాధ, ప్రమీల, గంగమ్మ పాల్గొన్నారు.

కోస్గి: ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని అంగన్‌వాడీ, ఆశావర్కర్లు, మధ్యాహ్నభోజన పథకం కార్మికులు మండల కేంద్రంలో గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.

నర్వ: అంగన్‌వాడీ, ఆశావర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని సీఐటీయు జిల్లా నాయకుడు మహేందర్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా నిత్యం ప్రజలకు సేవలు అందిస్తున్న అంగన్‌వాడీలకు రూ.26వేలు, ఆశాలకు రూ.18వేల వేతనం ఇవ్వాలన్నారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు.



మాగనూర్‌లో రాస్తారోకో చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు



జిల్లా కేంద్రంలో మాట్లాడుతున్న వెంకట్రామారెడ్డి